మొదటి రోజు

ఆనందరావు ఆఫీసుకి బయలుదేరాడు. ఆఫీసుకు పోతూ, యిక యీ జీవితకాలం, నేటినుంచి, యీ బాటపైన పొద్దునా సాయంత్రం తప్పనిసరిగా నడవాలికదూ! అనుకున్నాడు. ఇన్నాళ్లూ అతను, తన జీవితాన్ని కులాసాగా, ఆనందంగా గడిపాడు. ఇక నేటినుంచి నిర్బంధ జీవితమేనా అని బాధపడ్డాడు. కాని వుద్యోగం దొరికినదన్న సంతోషం, కొత్త జీవితాన్ని చవిచూడాలన్న ఆరాటం, అతని హృదయంలో మొలకలెత్తుతున్న ఈ విచారాన్ని ఓ ప్రచండ మారుతంలా పెకిలించివేస్తోంది.

ఈనాడు కొత్తగా వుద్యోగంలో ఆనందరావు ప్రవేశిస్తాడు. అక్కడ అందరూ అపరిచితులే. అసలు వుద్యోగం చేయడమన్నదే అతనికి కొత్త. తనతో యితర్లు అన్న మాటలనుబట్టి, పుస్తకాల్లోంచి, కథలవల్ల గ్రహించిన అంశాలను ఆధారంగా తీసుకొని, తన యీ మొదటిరోజున యెలా ప్రవర్తించాలో మననం చేసుకున్నాడు. ఇంకా అవే ఆలోచనలు.........ఆనందరావు ఆఫీసులో అడుగుపెట్టాడు.

ఎదురుగుండా సూపరింటెండెంటు పెద్దపులిలా కూర్చొని ఫైళ్లు తిరగేస్తున్నాడు.

అతని కిరుపక్కలా క్లర్కులు వంచిన తల ఎత్తకుండా రాసేస్తున్నారు.

ఆనందరావు అదురూ బెదురూ లేకుండా, సైనికుడి ఫక్కీలో నడిచి వెళ్ళి, ఆయనముందు నిలుచుని గొంతు సవరించుకొని "గుడ్ మార్నింగ్ సార్" అన్నాడు. సూపరింటెండెంటు తల యెత్తి చూచి "కూర్చోండి" అని తన కెదురుగుండావున్న కుర్చీ చూయించాడు మర్యాదగా. ఆనందరావు ఆశ్చర్యపోలేదు. ఆవిధంగా జరుగుతుందని అతను మొదటే వూహించాడు. తన సూటునయినా చూచి కనీసం అంతమాత్రపు ఆదరణ చూపకపోడని అతడనుకున్నాడు. అందులో గ్రాడ్యుయేటు యింత తక్కువ జీతాని కొప్పుకొని, యెదుగూ బొదుగూ వుండని ప్రయివేటు ఫర్మ్‌లో ప్రవేశిస్తున్నాడంటే ఆమాత్రం చేయటం ఓ గొప్ప కాదనుకున్నాడు. అన్నీ అనుకున్నవిధంగా జరుగుతున్నందుకు, వుత్సాహం, ధైర్యం యెక్కువయి, యిక తానతనితో చెప్పదలుచుకున్న పరిచయ వాక్యాలను మనస్సులో వొకే ఆర్డరుగా పేర్చి పెట్టుకొని, మొదలుపెట్టాడు:

"నన్ను ఆనందరావంటారు. మీ ఆఫీసులో వుద్యోగం చేయగల భాగ్యం అబ్బినందుకు నాకెంతో సంతోషంగా వుంది. నిజం చెప్పాలంటే ఆ అవసరం కల్పించిన మీకు నేనెంతో కృతజ్ఞుడ్ని." ఇక్కడ కొంచెం ఆగి ఆనందరావు సూపరింటెండెంటు ముఖంలోకి చూచాడు అతనిలో కలుగుతున్న మార్పులేమిటో గ్రహించాలని.

"ఆరి భడవా. నీవా! నీవని తెలిస్తే యీ కుర్చీ యిచ్చేవాడ్ని కానే!!" అన్నట్లు సూపరింటెండెంటు ప్రతిచూపు విసిరి యేదో అనడానికి పెదిమలు కదిపాడు. కాని ఆనందరావు మళ్ళీ అందుకున్నాడు:

"అవును నా ధోరణిచూచి మీరు ఆశ్చర్యపోతారని నాకు తెలుసు. నన్ను చూచీ, నా ఆకారం చూచి, 'నా ఆఫీసులో పనిచేయబోయే క్లర్కేనా' అనుకుంటారు. ఏమంటారు? నేనన్నది నిజమేనా"!! అని ఓ గొప్ప వక్త తన ప్రభావం ప్రజలపైన

బొమ్మిరెడ్డి

యేవిధంగా వున్నదీ నిర్ణయించుకోడానికి ఆగినట్లు కొంచెం నిలిచాడు. ఎదుటి ముసలి వ్యక్తి "అవును" అన్న అర్థం వచ్చే విధంగా, "సరేలే యిక కానీయ్" అని నిరసన తెలియజేసే విధంగా తలాడించాడు. "చూచారూ, యీనాడు వున్నదంతా వేషంలో నేవుంది. గౌరవించడమో అగౌరవించడమో యెదుటి వ్యక్తివేషాన్ని చూచే. సరికదా యిక యీనాటి యువకుల సంగతి యెలా వుందంటే వారొక నిర్ణీత 'స్టాండర్డు'నుంచి దిగలేరు. చేసేది క్లర్కు వుద్యోగమే కానీయండి, లేక ఆఫీసరుద్యోగమే కానీండి, జీతం చాలినా చాలకపోయినా తప్పనిసరిగా సూట్లు వేయాలి. అది 'బాడ్ యెకానమీ' అని మీ రనవచ్చు. కాని 'తప్పనిసరి' అని నే నంటాను." మళ్ళీ ఆనందరావు ఆగి "ఏమంటారు" అన్నట్లు నవ్వాడు. ముసలాయన కొంచెం తటపటాయించి మోహమాటపడి "అవునులే! కాలానుగుణంగా సర్దుకుపోవాలి; కాని........." అన్నాడు మధ్యలో ఆగిపోతూ.

"అదే! మీ రనబోయేది యీనాటి, నాలాంటి, యువకులు మీలాంటి, పాతకాలం వారిని మన్నించి గౌరవించరనే కదూ! మీ రలా అనుకోడం పొరపాటంటాను. మీరులేందే మాకు అభివృద్ధిలేదు. మీరు దారి చూపందే మేం ముందుకి నడవలేం. అది మాకు తెలుసు. చూడండి! యిప్పుడు నేను మీ క్రింద పనిచేయడానికి వచ్చాను. మీతో సఖ్యంగా వుండి, మీ ద్వారా నా పనేమిటో తెలుసుకొని చేసుకుపోతూంటేనే గాని నేను యీ ఆఫీసులో వుండడానికి వీల్లేదు. మిమ్మల్ని పరిహసించటం గుడ్డువచ్చి పిల్లను వెక్కిరించినట్లుగా వుంటుంది. ఎవరితత్వ మెలావున్నా నామటుకు నేనలాంటి వాడిని కాను."

"తెలుస్తూనే వుందిగా" అన్నాడు ముసలాయన ముక్తసరిగా. అందులోని అర్థం, ఆ మాటల్లోని ధ్వని ఆనందానికి బోధపడలేదు. ఇంతవరకు తాను అనుకున్న విధంగానే జరిగింది. సూపరింటెండెంటు "తెలుస్తూనే వుందిగా" అని అంటాడనుకోలేదు. అందుకు బదులుగా "నీలాంటి బుద్ధిమంతులుండటం చాలా అరుదు" అని అంటాడనుకున్నాడు. అందువల్ల తా ననదలుచుకున్న మాటల విధానాన్ని మార్చవలసి వచ్చింది. కాలేజీ యూనియన్లో రెండేళ్ళు సెక్రటరీ, రెండేళ్ళు ప్రెసిడెంటు గిరీ వెలిగించిన ఆనందరావు, సమయానుకూలంగా, పరిస్థితులకు సరిపోయేవిధంగా మాటలు చెప్పడం నేర్చుకున్నాడు కాబట్టి అట్టే గాభరా పడకుండా తిరిగి అందుకున్నాడు.

"మీకు నా ప్రవర్తన వింతగా వుందికదండీ అవును సుమారు ముప్పయి యేళ్ళనుండీ మీరు ఆఫీసులో వుంటూ, అనుభవాన్ని కూడబెట్టుకుంటూ పైకి వచ్చారు. ఆఫీసులో యేపని యెలాంటిదో, యెవరెలాంటివారో మీకు బోధపడుతుంది; కాని బయట ప్రపంచంలో జరుగుతున్న మార్పు మీకు తెలియకుండానే జరిగిపోతుంది. సుమారు నలభైయేళ్ల క్రితం కాలేజీ వదులుకున్న మీకు, యిప్పుడు కాలేజీలలో

(55-వ పేజీ చూడండి)

కేశముల సౌందర్యాభివృద్ధికి
కాష్మీర్-కుసుం
ఇష్టమైన సూనెలో నానబెట్టుడు
సుగంధ చర్మరక్షణ మలామ్
సాంటలక్స్
దురద, గజ్జలు, కాట్లు, మొటిమలకు
ప్రేమలీలా
ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు
నంజనగూడు-పండ్లపొడి
ప్యాక్టరీ వారి
నమ్మకమైన 60 ఆయుర్వేద ఔషధములు.
ఏజంట్లు: యునైటెడ్ కంపెనీ,
54, అంగప్పనాయక్ వీధి, మద్రాసు-1
బ్రాంచి: గాంధినగర్. విజయవాడ

పరిణామం

(8-వ పేజీ తరువాయి)

"చాలా మంచివారే ఆయన, మా డివిజనుకి రెండు సబ్జెక్సు తీస్తారు. బాగా చెబుతారుకూడా" అన్నాడు సుందరం.

తను మెదలకుండా ఊరుకొంది. ఆరాత్రంతా అతని ఆఖరి మాటలు మనసులో మెదిలాయి. వాటి అర్థమేమిటి? ఆమాటలనడంలో అతనిభావం? కాస్త ఆలోచిస్తే పదివేల ప్లాను ఇతనిది కాదల్లే ఉంది. అయితే తండ్రి అలాఅంటే ఇతనెందుకూరుకొన్నాడు? ఖండితంగా చెబితే తండ్రి ఏమనగలడు?

ఓ ఆదివారం సీత, సుందరం, మ్యాటనీకి వెళ్లారు. వాళ్లకోసం గోపాలం వచ్చాడు. ఈమధ్య వాళ్ళతో జోస్తీ ఎక్కువైనట్టుంది.

"వాళ్ళు సినిమాకి వెళ్ళారు. పోనీ వచ్చేదాకా కూర్చోండి" అన్నది తాను.

"మీరు వెళ్ళలేదే!" అన్నాడాతను కూర్చుంటూ.

"కొంచెం తలనెప్పిగా ఉంది. అయినా ఇంటివాళ్ళు లేరు. ఇల్లు తాళం పెట్టి వెళ్ళడం ఇష్టంలేక ఉండిపోయాను" అంది. అతనితో ప్రసంగం పెంచడం సుతరామూ ఇష్టంలేదు. పదినిమిషాలు నిశ్శబ్దంగా గడిచిపోయాయి. అప్పుడతను అన్నాడు.

"మణిగారూ! మీతో ఎన్నాళ్ళనించో ఓమాట చెబుదామనుకొంటున్నాను. అవకాశం చిక్కలేదు. మీ నాన్నగారు మా నాన్నగారితో మాట్లాడినపుడు, మానాన్న పదివేలివ్వలేకపోతే మాటలే అనవసరమని అన్నారుట. దాని ముందు కథ ఇది: మిమ్మల్ని చూశాక నేను మానాన్నతో నా అంగీకారం తెల్పాను. ఆయన కట్నం కుదరాలికదా? అన్నారు. "నాన్నా కట్నంకోసం చెడిపోనివ్వద్దు. వాళ్ళు ఎంత ఇవ్వగలరో అంతే పుచ్చుకో. అసలివ్వలేమన్నా ఒప్పుకో నాన్నా నాకోసం" అని బిడియం విడిచి చెప్పాను. ఆయన మాట్లాడలేదు. మౌనం అంగీకారసూచకం అని అనుకొన్నాను. తరవాత వెంటనే ఈ లెక్చరర్ పోస్టుకి ఇంటర్వ్యూకి వచ్చేశాను. నేనులేనప్పుడు మీనాన్నగారు వచ్చారు.తరవాత జరిగింది నాకు తెలిసింది. ఎంతో బాధపడ్డాను. కాని ఏం చెయ్యగలను? చెయ్యి దాటిపోయింది. నాకా అదృష్టం లేదనుకున్నాను. అప్పటినుంచి ఇప్పటివరకు, ఆ విషయంలో విముఖతతోనే ఉన్నాను. ఈనాటికైనా మీరు నాపైగల అభిప్రాయాన్ని మార్చుకొంటారని ఆశిస్తున్నాను. మీరు ఈ నా మాటలన్నీ నమ్ముతున్నట్లయితే నేను ధన్యుణ్ణి."

తాను ఏదో లోకంలో ఉన్నట్టనిపించింది.

"మార్చుకో నవసరం లేదు. మీమీద నాకెప్పుడూ సదభిప్రాయమే" అన్నది. అతనిముఖం ఆనందంతో వికసించింది.

"ఇక మీ కేఅభ్యంతరం లేదనుకొంటాను" అన్నాడు మెల్లగా.

"మళ్ళీ ఆదివారం వస్తారుకాదూ?" అంది తాను.

సీత, సుందరం, రాగానే వాళ్లదగ్గర ఏవో పుస్తకాలు తీసికొని వెళ్లిపోయాడతను.

ఆదివారం అంతా తాను ఆలోచిస్తూనే ఉంది. తానంగీకరిస్తే ఏమి? నాన్న కిష్టం ఉండదా? అసలు నాన్నేగా, ఈసంబంధం కోసం ప్రయత్నించింది! అది తప్పిపోతే చాలాబాధపడ్డారు కూడాను. ఈసారి గోపాలం రాగానే తన అంగీకారం తెలుప నిశ్చయించుకొంది.

వారంరోజులకి తానూ, గోపాలం ఇంటికి వచ్చారు. నాన్న గోపాలాన్ని చూసి నివ్వెరపోయారు. అంతలోనే సంబాళించుకొని లోనికాహ్వానించి మర్యాద చేశారు. అమ్మకి ఎంతో సంతోషంకలిగింది. నాన్న ఆరాత్రి తనతో అన్నారు. "నేను చేయలేని పని నీవు చేయగలిగావమ్మా" అని. నాన్న అయిదువేలు కట్నం ఇస్తానన్నారు, గోపాలం వద్దన్నాగాని.

"ఒచ్చే ఏడుకూడా సీత సుందరం మా దగ్గరే ఉంటారు నాన్నా" అంది తాను "అలాగేనమ్మా" అంటున్న నాన్న కళ్లల్లో నీళ్లు నిలిచినై. అవి ఆనందబాష్పాలో దుఃఖబాష్పాలో ఆయనకే తెలుసు. ☆

మొదటిరోజు

(9-వ పేజీ తరువాయి)

జరుగుతున్న విషయాలెలా తెలుస్తాయి. ఉద్యోగంలో చేరగానే ముందు పై ఆఫీసరుకు కృతజ్ఞత తెలుపుకోవాలన్న విధి మా రక్తంలో యింజెక్టు చేయబడేది. అందుకే ముందు మీవద్దకు సరాసరి వచ్చింది. మీరు కూడా చిన్న క్లర్కు వుద్యోగంనుంచే యింతవరకూ వచ్చారు కాబట్టి కింది వుద్యోగస్తుల సాధకబాధకాలు మీకు తెలుసు. అందుకే మీకు స్టాఫ్ అంటే అంత అభిమానం ఆదరణా అని తెలిసింది. కాబట్టి ముందుముందు నావల్ల పొరపాట్లు యేవయినా జరిగినా, మీ పిల్లవాడిలా భావించి మన్నించగలరు.

"ఆ...ఆ...ఏమిటి అలా అంటారు" ముసలాయన వణికే గొంతుకతో అన్నాడు.

"మా నేజర్ని కలుసుకోడం తప్పని సరా సార్" అన్నాడు ఆనందరావు లేస్తూ.

"కలుసుకోడం మంచిదే, కాని ఆయన నాలాంటి సెమ్మదస్తుడు కాడు సుమా! జాగ్రత్త. అయినా నీలాంటివాడు ఆయన దగ్గర సర్దుకుపోగలడు. పరవాలేదు.

రిజిస్టర్డు నెం 2791 హోళీ పండుగలకు టెలిగ్రాం : *Swarnbhumi*

గొప్ప బహుమతి

మీరు తప్పక ఒక బహుమతి గెలవాలి!

అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినది. అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు. **6225.** మొదటి రెండు వరుసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు. **1255.** మొదటి ఒక వరుస సరిగానున్న ప్రతి ఆన్సరుకురు. **135.** a, b or a, c సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు. **20.**

a	b		
c			

ఇచ్చట చూపిన చదరంలో 7 నుండి 22 వరకు అంకెలు వాడి నిలువుగగాని, అడ్డముగగాని, అయిమూలలుగా గాని ఎటు కూడినను మొత్తం 58 వచ్చునట్లు వేయవలెను. ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

ఆఖరు పోస్టింగు తేది **19-3-54** ఫలితము **30-3-54**

ప్రవేశరుసుము: ఒక ఎంట్రీకి రు. 1/-; 4 ఎంట్రీలకు రు. 3/-లు, 16 ఎంట్రీల ప్రతిసెట్టుకు రు. 10/-

గతపోటీ ఫలితం

21	10	9	22
15	16	19	12
18	13	14	17
8	23	20	11

మొత్తం 62

రూల్సు: పై రేటువంతున రుసుముతో సాదాకాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. రుసుము మనియార్డరు ద్వారాగాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకుడ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను. ఢిల్లీలో ఒక పెద్ద బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషనుతో, లేక దానివరుసలతో సరిపోలియుండు సొల్యూషను లేక వరుసలు మాత్రమే సరియైనవిగా ఎంచబడును. అంతా సరిగా వచ్చిన సొల్యూషనులను బట్టి మారుచుండును. కానీ గ్యారంటి బహుమతులు మాత్రము మారవు. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి. ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి టిక్కెట్లు అంటించిన కవరు పంపవలెను. సెక్రటరీ తీర్పు ఖాయము గాను లా ప్రకారము బద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి:-

Capital Traders Regd, (16) Post Box 1475, Ch. Chowk, Delhi

మొదటి రోజు

పోయిరా." అన్నాడు. ఆ ముసలాయనకు ఆనందరావుని వదిలించుకోవడమే సమస్యగా తోచి అలా అన్నాడు. "నా బుట్టలో పడ్డావులే ముసలయ్యా" అని లోలోపల నవ్వుకుంటూ అవతలివైపు వున్న మానేజరి గదివేపు బూట్లు టకటక లాడించుకొంటూ వెళ్ళాడు.

ఆనందరావు వేషం, నడకా, ఠీవి, చూచి మానేజరు గదిముందు కూర్చున్న బంట్రోతు యెగిరి గంతేసి వొక్క నమస్కారం పెట్టాడు. ఆనందరావు జేబులోంచి కార్డుతీసి లోపల యిచ్చిరమ్మన్నాడు. లోపలికి వెళ్లి "అయ్యగారు రమ్మంటున్నారు" అంటూ అంతలోనే తిరిగి వచ్చాడు ప్యూన్. లోపలికి వెళ్లాడు ఆనందరావు.

"గుడ్ మార్నింగ్ సార్."

"గుడ్ మార్నింగ్. టేక్ యువర్ సీట్. అలా కూర్చోండి" అన్న మాటలు వినిపించాయి. తరువాత మానేజరు గదిలోని సంభాషణ బయటివాళ్లకు అంత స్పష్టంగా వినిపించలేదు. పదిహేను నిమిషాల అనంతరం "థాంక్స్" అంటూ నవ్వుకుంటూ బయటికివచ్చి సూపరింటెండెంటువద్దకు వెళ్ళాడు ఆనందరావు.

ఆనందరావును వదిలించుకొని, పనిమాని, సూపరింటెండెంటు, యీ కొత్త క్లార్కు విషయమే ఆలోచించాడు. 'కుర్రవాడయినా, బుద్ధిమంతుడిలా, చమత్కారిలా కనబడుతున్నాడు' అన్నది అతనిలో యేర్పడ్డ మొదటిభావం. ఏది యెలావున్నా 'వీడుమాత్రం ఘటికుడులాగే వున్నాడు' అన్నది రెండవది. అలుసిస్తే చంకనెక్కేటట్టున్నాడు. జాగ్రత్తగా మెసులుకోకపోతే తనకే మోసం తెస్తాడేమో, ఆపాటివాడే! కాబట్టి మొదటినుంచే ఆనందరావుని అణిచివుంచాలనుకున్నాడు. కాని ఆనందరావు వచ్చి యెదురుగుండా కూర్చోగానే అనుకున్నదంతా మర్చిపోయాడు ముసలాయన.

"మీకు అధిక శ్రమ యిస్తున్నందుకు క్షమించండి. అయినా కొత్తవాణ్ణి గనుక నేను చేయవలసిన పని యేమిటో, దాన్నెలా చేయాలో తెలియజెప్పితే అంతగా నేను మిమ్మల్ని మాటిమాటికొచ్చి బాధించాల్సిన అవసరముండదు. కొద్దిగా నేచర్ ఆఫ్ ది జాబ్ యేమిటో ఎక్స్‌ప్లెయిన్ చేస్తారా? నావిధి నేను నెరవేరుస్తాను. మీ కర్తవ్యాన్ని మీరు పాటించండి. ప్రతికొత్తవాడితోవున్న బాధేయిది మీకూ, కొత్తగా యీ ఆఫీసులో చేరినప్పుడు, నాలాగే, అంతా అయోమయంగా వుండి, తెలియక తికమకపడి ఉంటారు. తప్పకుండా అలా అయి వుండాలి. అంతేనంటారా" అంటూ లేచాడు ఆనందరావు.

"ఆ...ఆ...అంతే. తప్పక. తప్పకుండా నీపనేమిటో చూపిస్తాను" అంటూ అతనూ కుర్చీలోంచి లేచాడు తనే స్వయంగా వెళ్ళి చూయించడానికి. తానింతకుముందు యే క్లర్కు ముందరా ఓడిపోలేదు. అందరిపైనా పాతిక సంవత్సరాలనుంచి తన హుకూమతు చలాయిస్తూ వచ్చాడు. అప్పుడప్పుడు మారే మానేజర్లు సహితం యీ ముసలాయనకు భయపడాల్సిందే! అలాంటి తనను ఆనందరావు వశపరుచుకున్నందుకు ఆ ముసలిగుండె తహతహలాడింది. అతనెందుకు తన్నిలా కిందుమీదులు చేస్తున్నాడో అర్థం కాలేదు. మళ్ళీ కుర్చీలో కూర్చున్నాడు. ఏదో అనాలనుకొని నోరు తెరిచి, యెదురుగుండా నిలుచున్న కొత్తక్లర్కు ముఖం చూచి, అనదలుచుకున్నదిఅనలేకపోయాడు. ఏమీ చేయలేక బెల్ నొక్కాడు. బంట్రోతు హాజరయ్యాడు.

"వెంకట్రావుగార్ని యిలా రమ్మను" హుకుంజారీఅయింది. వెంకట్రావువచ్చాడు. "వీరికి నీ డివిజెంటుపని యిచ్చి యీ కరస్పాండెన్సు చూడు. ఇదిగో ఆపని యెలా చేయాలో వీరికి తెలియజేయ్. తేలికైన పనేగా. ఆట్టే చేసుకపోవచ్చులే" "సరే సార్" అంటూ వెంకట్రావు బల్లపైనవున్న ఫైళ్ళను సర్ది చంకనబెట్టుకొని ముంగుకు నడిచాడు. ఆనందరావు ఆ ముసలాయనకు వొక నమస్కారబాణం విసిరి వెంకట్రావు ననుసరించి బాతాఖానీ లగాయించాడు: "మన సూపరింటెండెంటు యెలాంటివాడంటావ్ బ్రదర్" అంటూ.

ఇంతవరకూ ఆనందరావుకీ ఆ ముసలాయనకీ యేదో బంధుత్వం వుండి వుంటుందని అనుకుంటున్న వెంకట్రావు యీ మాటలకు అదిరిపడి "ఏమంటారు" అన్నాడు.

"మన సూపరింటెండెంటు అన్ని ఆఫీసుల్లో వుండే రకమేనా, కాదా అని అడగటం"

"అదేమో చెప్పలేనుగాని మీరుమాత్రం అతన్ని మొదటిసారిగా ట్రోఫీలో వేసుకున్నారు. కొత్తవాళ్లతో యీవిధంగా మాట్లాడటం నేను వున్న నాలుగేళ్ళలో యిదే మొదటిసారి. మా నేజరుగారికయినా భయపడం యీయనకు రుడిసినంత."

"అలాగా" అని చిన్నగా నవ్వాడు. అతని పనేమిటో తెలియజెప్పి పాతక్లార్కు వెళ్ళిపోయాడు. ఆనందం బల్లముందు కూర్చొని పని మొదలుపెట్టక యేదో ఆలోచించసాగాడు. పదినిమిషాలకు ఆలోచన తట్టింది. ఒక కాగితంపైన యేదో వ్రాసి దాన్ని టైపు చేయించుకొన్నాడు. అప్పటికి వొంటిగంటఅయింది. అందరూ మెల్లిగా భోజనాలకు బయలుదేరారు. ఆపూటకు యీ కొత్త వుద్యోగి చేసిన పని యేమీ లేదు. పని చేయకుండా అలా అటూ యిటూ తిరుగుతున్న ఆనందరావును చూచి "అబ్బాయ్ కొత్తగా వుద్యోగంలో ప్రవేశించావు; యిలా నడుచుకుంటె అది కొస్తా దక్కడం కష్టం" అని పిలిచి మందలిద్దామనుకొంటున్న సూపరింటెండెంటు దగ్గరికే వచ్చాడు ఆనందరావు టైపుచేయించుకున్న కాగితంతో.

ముసలాయన కాగితంవేపూ ఆనందరావువైపూ రెండుసార్లు చూచి: "నీ అభిప్రాయం మంచిదే. కొత్తగా వుద్యోగంలో ప్రవేశించి పరిచయార్థం యిలా పార్టీ యివ్వడం సబబయినదే అయినా...వృథా డబ్బు దండగ. కొన్నాళ్లుంటె వాళ్లంతట వారే పరిచయమౌతారు" అన్నాడు.

"అలా అనకండి. ఎప్పుడూ ఇలాగే ఖర్చు చేయబోనుగా! మీరు వొప్పుకోవాలి. అంతేకాదు చీఫ్ గెష్టుగా వుండాలి. దయచేసి సంతకం పెట్టి సర్కులేటు చేయించండి. అది నా ప్రార్థన" అన్నాడు కొంత బలవంత పెడుతున్నట్టుగానే ఆనందరావు.

"సరే" అన్నాడు ఆయన.

రోజులు, వారాలు, నెలలూ గడిచిపోయాయి. ఆనందరావు ఆఫీసులో వుద్యోగం చేయబట్టి మూడేళ్ళయింది. ఎవరితో మాట పడకుండా పనిచేసుకొచ్చాడు. సూపరింటెండెంటు రిటైర్డ్ అయ్యాడు. తనకే ఆస్థానం దొరికింది. అందుకు సూపరింటెండెంటుకూడా యెంతో ప్రయత్నించాడని అనుకున్నారు. ఆయనకు "ఫేర్ వెల్ పార్టీ" యిచ్చింది ఆనందరావే...

......ఆనందరావు ఆఫీసులో అడుగు పెట్టాడు.

ఎదురుగుండా సూపరింటెండెంటు పెద్దపులిలా కూర్చొని ఫైళ్లు తిరగేస్తున్నాడు.

అతని కిరుప్రక్కలా క్లర్కులు వంచిన తల ఎత్తకుండా రాసేస్తున్నారు.

ఆనందాన్ని చూచి ఆయన లేచి వచ్చాడు.

"మీరిలా మొదటిరోజునే ఆలస్యంగా రావడం యేమంత బాగా లేదు. ఆమాత్రం బాధ్యత గుర్తుంచుకోకపోతే ఎలా. ఇప్పుడు టైమ్ ఎంతయిందో చూడండి" అన్నాడు సూపరింటెండెంటు.

గోడగడియారం జవాబుగా పదకొండు కొట్టింది.

రెండు గంటలు దారిపొడుగునా కలలు కంటూ వచ్చాడని తెలుసుకొని తలవాల్చి "క్షమించండి సార్. పొరపాటు జరిగింది" అన్నాడు ఆనందరావు. ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madra